Hindustan
BIOSCIENCES LTD

To

Date: 21-11-2023

BSELimited,
Listing Complaince
PhirozeJeeJeebhoy Towers,
Dalal Street, MUMBAI – 400 001.

Sir,

Sub: Intimation about publication of un-audited results for quarter and half year ended 30th September 2023

Ref: Our Scrip code 532041

*******

Dear Sir,

We hereby inform you that pursuant to Regulation 47 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Audited Financial Results of the Company for the quarter and half year ended September 30, 2023 were published by the company on 03-11-2023 in The Business Dairy (in English language) and Praja Palana (in Telugu language) newspapers.

A copy of same is enclosed herewith.

This intimation shall also be available on the Company's website at www.hindustanbiosciences.in.

Kindly take the above information on record and acknowledge the receipt.

Thanking you,

Yours faithfully,
For **Hindustan Bio Sciences Limited**

Hindustan Bio Sciences Limited Hyderabad

Venkata Rama Mohan Raju Jampana
Managing Director
(DIN: 00060800)

**HINDUSTAN BIOSCIENCES LTD.**
#31, Sagar Society, Road No. 2
+91 40 23555161 / 23555181
pharma.hindustanbio@gmail.com

# పోచారానికి సెంటిమెంట్ పనిచేస్తుందా...?



నిజామాబాద్, నవంబర్ 2, :సభాపతులుగా పని చేసిన వారు మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టడం లేదా ? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నుంచి ఈ సెంటిమెంట్ అలాగే కొనసాగుతోందా ? అంటే అవుననే సమాధానం వస్తోంది. 25 సంవత్సరాలుగా స్పీకర్లుగా పని చేసిన వారు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవుతున్నారు. అసెంబ్లీలో స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తే ఓటమి పాలవుతారన్న సెంటిమెంట్ తెలంగాణలో బలంగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక సేమ్ సీన్ రిపీట్ అవుతోంది. దీంతో స్పీకర్ పదవిని చేపట్టాలంటే వెనుకంజ వేస్తున్నారు. నాటి స్పీకర్ కావలి ప్రతిభా భారతి నుంచి మొన్నటి కోడెల శివప్రసాదరావు, మధుసూదనాచారి దాకా అందరూ ఓటమి పాలయ్యారు. 1999 నుంచి స్పీకర్లుగా పనిచేసిన వారిలో ఇప్పటి వరకు ఒక్కరు కూడా విజయం సాధించలేకపోయారు. స్పీకర్ ఓటమి సెంటిమెంట్‌ను ఏ ఒక్కరూ బ్రేక్ చేయలేకపోయారు. 1999లో తెలుగుదేశం పార్టీ హయాంలో పని చేసిన కావలి ప్రతిభా భారతి, 2004-2009 వరకు కాంగ్రెస్ హయాంలో స్పీకర్ గా పని చేసిన కేతిరెడ్డి సురేష్ రెడ్డి, 2009-2010 వరకు పని చేసిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఓటమి పాలయ్యారు. కిరణ్ కుమార్ స్పీకర్ గా పని చేసి...ఉమ్మడి ఏపీకి చివరి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2011 నుంచి 2014 వరకు స్పీకర్ గా పని చేసిన నాదెండ్ల మనోహర్ మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవలేదు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి పోటీ చేసిన కోడెల శివప్రసాద్ రావు విభజిత ఏపీకి తొలి స్పీకర్ గా పని చేశారు. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి పోటీ చేసిన ఆయన అంబటి రాంబాబు చేతిలో ఓటమి పాలయ్యారు. ఇటు తెలంగాణలో భూపాలపల్లి నుంచి బీఆర్ఎస్ తరపున గెలిచిన మధుసూదనాచారి స్పీకర్ గా ఎన్నికయ్యారు. ప్రత్యేక తెలంగాణ ఆయన తొలి స్పీకర్. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2018 నుంచి ఇప్పటి వరకు స్పీకర్ గా పని చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నుంచి బరిలోకి దిగారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ సెగ్మెంట్ నుంచి 1994లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం 2004 మినహా 1999, 2009, 2011 ఉపఎన్నికతోపాటు 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించారు. స్పీకర్ పదవిలో ఉన్న వారు తర్వాతి ఎన్నికల్లో ఓడిపోతున్నారు. ఈ సెంటిమెంట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కొనసాగుతూ వస్తోంది. రాష్ట్ర విభజన తెలుగు రాష్ట్రాలకు స్పీకర్లుగా పని చేసిన కోడెల శివప్రసాదరావు, మధుసూదనాచారి ఇద్దరు ఓటమి పాలయ్యారు. 2019లో కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధుసూదనాచారికి బీఆర్ఎస్ పార్టీ కనీసం టికెట్ కూడా ఇవ్వలేదు. అయితే స్పీకర్ల సెంటిమెంట్‌ను పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధిగమిస్తారని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మంత్రం పనిచేస్తుందా లేక సెంటిమెంటే పునరావృతం అవుతుందా అన్నది కొన్ని రోజుల్లో తేలిపోనుంది.

# గులాబీ గూటికి పాల్వాయి స్రవంతి ?



నల్గొండ, నవంబర్ 2, :మునుగోడు నుంచి టికెట్ దక్కకపోవడంతో తీవ్రమైన అసంతృప్తిలో ఉన్న కాంగ్రెస్ నేత పాల్వాయి స్రవంతి పార్టీ మారుతున్నట్లుగా ప్రచారం జరిగింది. ఆమె బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లుగా పుకార్లు వచ్చాయి. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి రెడ్డి పోటీ చేసిన సంగతి తెలిసిందే. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడంతో ఈ ఎన్నికల్లో స్రవంతికి టికెట్ కేటాయించలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ తనను మోసం చేసిందని ఆలోచనలో ఉన్నారని.. త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.తాను బీఆర్ఎస్ పార్టీలో చేరడం లేదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పాల్వాయి స్రవంతి స్పష్టం చేశారు. గత ఉప ఎన్నిక సమయంలో కూడా ఇలాంటి వార్తలు ప్రచారం అయ్యాయని గుర్తు చేశారు. తాను మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, మునుగోడు మండలాల్లో పర్యటించి పార్టీ కార్యకర్తల్ని కలిసి వారి అభిప్రాయాలు సేకరిస్తున్నానని చెప్పారు. తదుపరి కార్యాచరణ కోసం నిర్ణయం తీసుకుంటున్న వేళ ఇలాంటి వార్తలు రావడం తీవ్రంగా పరిగణిస్తున్నట్లుగా పాల్వాయి స్రవంతి ఓ వీడియో విడుదల చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడులో కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పాల్వాయి స్రవంతి కీలక నేతలుగా ఉన్నారు. రాష్ట్ర నాయకత్వం 2018 ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డికే టికెట్ ఇచ్చింది. తనకు టికెట్ ఇవ్వకపోయినప్పటికీ పాల్వాయి స్రవంతి కోమటిరెడ్డి రాజగోపాల్ గెలుపు కోసమే పని చేశారు. 15 నెలల క్రితం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారు. అదే సమయంలో ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి కాంగ్రెస్ నుంచి బరిలో నిలవగా, బీజేపీ నుంచి రాజగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల్లో నిలబడ్డారు. పది వేల మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్ గెలుపొందారు. పాల్వాయి స్రవంతి మూడో స్థానానికి పరిమితం అయ్యారు.ఇటీవల రాజకీయాల్లో జరిగిన కొన్ని పరిణామాలు, బీజేపీ విధానాలతో అసంతృప్తిగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరి చేరగానే ఆ తర్వాత వచ్చిన రెండో విడత అభ్యర్థుల జాబితాలో మునుగోడు టికెట్ ను కాంగ్రెస్ అధిష్ఠానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికే కేటాయించింది. దీంతో పాల్వాయి స్రవంతి తీవ్ర నిరాశకు గురయ్యారు. కాంగ్రెస్ ను కాదని బీజేపీలోకి వెళ్లిపోయి, మళ్లీ సొంత గూటికి వచ్చిన రాజగోపాల్ కు టికెట్ ఎలా ఇస్తారని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు తన లాంటి వారు నియోజకవర్గంలో పార్టీకి అండగా ఉన్నామని, తమనే విస్మరించారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.మునుగోడు నియోజకవర్గానికే చెందిన మరో కాంగ్రెస్ నేత చలమల కృష్ణారెడ్డి బీజేపీలో చేరారు. ఈయన కూడా కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డారు. చలమల కృష్ణారెడ్డి బీజేపీ నుంచి మునుగోడు బరిలో ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మునుగోడు టికెట్ రాకపోవడంతో అసంతృప్తిలో ఉన్న చలమల కృష్ణరెడ్డిని రేవంత్ రెడ్డి బుజ్జగించినా ఫలితం దక్కలేదు.

# హైదరాబాద్ లో ఐటీ దాడుల కలకలం

హైదరాబాద్ :కాంగ్రెస్ నాయకురాలు , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు గురువారం తెల్లవారుజామున ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 5గంటలకు చేరుకుని పారిజాత కూతురి ఫోన్ స్వాధీనం చేసుకుని అధికారులు సోదాలు జరిపారు. పారిజాత తిరుపతి లో, ఆమె భర్త నర్సింహా రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. బాలాపూర్ గణేష్ లడ్డూను దక్కించుకున్న బీఆర్ఎస్ నేత వంగేటి లక్ష్మారెడ్డి, మహేశ్వరంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కేఎల్ఆర్ ఇంట్లో కుడా ఐటీ సోదాలు జరిగాయి.

# 60 ఏళ్లుగా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య





చేవెళ్ల నవంబర్02, (ప్రజాపాలన): కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లుగా ప్రజలను మోసం చేసిందని టిఆర్ఎస్ పార్టీ ఎవెమ్మల్యే అభ్యర్థి కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం నవపేట్ మండలం, ముబారక్ పూర్,గుబ్బడి పాతేపూర్, చించల్పేట్, గ్రామాలలో ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కాలే యాదయ్య మాట్లాడుతూ,కోట్లడి తెచ్చు కున్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్కాములు తప్ప స్కీములు ఉండవని, మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు పరిపాలనలో పేదరికాన్ని పూర్తిగా ఎందుకు నిర్మూలన చేయలేదు అని ప్రశ్నించారు. అధికారంలోకి ఇప్పుడు వస్తే ఇందిరమ్మ ఇండ్లు మేము ఇస్తామని చెప్పుకుంటున్నా కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లలో పేదలకు ఎందుకు పూర్తిగా ఇండ్లను కట్టించ లేక పోయింది. ఈ విషయాన్ని ప్రజలు ఆలోచన చేయాలి. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఓట్లు కోసం వస్తే అడిగి నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ నాయకుల జూట మోడల్ నమ్మవద్దని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీకి అధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 5016, వికలాంగులకు 6016, 400 లకే గ్యాస్ సిలిండర్, కేసీఆర్ బీమా.ప్రతి ఇంటికి ధీమా పథకం ద్వారా 5లక్షలు, కేసీఆర్ ఆరోగ్యరక్ష 15 లక్షలకు పెంపు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, రైతుబంధు ఎకరాకు?16వేలు, సౌభాగ్యలక్ష్మి పథకం?3వేల సాయం, అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం, మహిళా సంఘాలకు సొంత భవనాలు హామీలను మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని.. అధికారంలోకి రాగానే అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బందయ్య గౌడ్, ప్రశాంత్ గౌడ రాంరెడ్డి, నాగిరెడ్డి, దయాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, జడ్పిటిసిలు ఎంపిటిసిలు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్‌సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

**30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర కాలానికి ఆడిట్ చేయని ఫలితాల వివరణ పట్టిక**

(రూ. లక్షలలో)

| క్ర సం. | వివరములు | ముగిసిన మూడు నెలలు 30.09.2023 (ఆడిట్ కానిది) | 30.06.2023 (ఆడిట్ కానిది) | 30.09.2022 (ఆడిట్ కానిది) | ముగిసిన అర్ధ సం॥ 30.09.2023 (ఆడిట్ కానిది) | 30.09.2022 (ఆడిట్ కానిది) | ముగిసిన సం॥ 31.03.2023 (ఆడిట్ చేసినది) |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కార్యనిర్వర్తనముల నుంచి ఆదాయం | | | | | | |
| | ఎ) కార్యనిర్వనముల నుంచి రెవిన్యూ | 31.74 | - | - | 31.74 | 27.14 | 92.23 |
| | బి) ఇతర ఆదాయం | 0.99 | - | - | 0.99 | - | - |
| | మొత్తం రెవిన్యూ (1) | 32.73 | - | - | 32.73 | 27.14 | 92.23 |
| 2. | ఖర్చులు | | | | | | |
| | ఎ) వినియోగించిన మెటీరియల్ వ్యయం | - | - | - | - | - | |
| | బి) స్టాక్ - ఇన్- రేటులో కొనుగోళ్ళు | 20.47 | - | - | 20.47 | 18.29 | 57.03 |
| | సి) పూర్తి అయిన సరుకుల ఇన్వెంటరీలు, స్టాక్ - ఇన్- రేటు మరియు జరుగుతున్న పనిలో మార్పులు | - | - | - | - | - | - |
| | డి) ఉద్యోగి ప్రయోజన ఖర్చులు | 3.61 | 5.26 | 6.12 | 8.87 | 12.05 | 23.92 |
| | ఇ) ఆర్థిక వ్యయాలు | 0.07 | 0.11 | 0.06 | 0.18 | 0.09 | 0.41 |
| | ఎఫ్) అమ్మకాల ఖర్చులు | - | - | - | - | 0.33 | 1.53 |
| | జి) తరుగుదల మరియు రుణ విమోచన ఖర్చులు | 0.13 | 0.13 | 0.11 | 0.26 | 0.21 | 0.57 |
| | హెచ్) ఇతర వ్యయాలు | 1.82 | 6.73 | 1.20 | 8.55 | 6.17 | 12.57 |
| | మొత్తం వ్యయాలు (2) | 26.10 | 12.23 | 7.49 | 38.33 | 37.14 | 96.03 |
| 3. | అసమాన్య మరియు అసాధారణ ఐటంలకు మరియు పన్నుకు ముందు లాభం / (నష్టం) మరియు పన్ను (1-2) | 6.63 | (12.23) | (7.49) | (5.60) | (10.00) | (3.80) |
| 4. | అసాధారణ ఐటంలు | - | - | - | - | - | - |
| 5. | పన్నుకు ముందు లాభం / (నష్టం) (3-4) | 6.63 | (12.23) | (7.49) | (5.60) | (10.00) | (3.80) |
| 6. | పన్ను ఖర్చులు | | | | | | |
| | ఎ. ప్రస్తుత పన్ను | - | - | - | - | - | - |
| | బి. గత సంవత్సరం పన్నులు | - | - | - | - | - | - |
| | సి. వాయిదా వేయబడిన పన్ను | - | - | - | - | - | 0.25 |
| 7. | కొనసాగుతున్న కార్యనిర్వర్తనముల నుంచి ఈ కాలానికి లాభం / (నష్టం) (5-6) | 6.63 | (12.23) | (7.49) | (5.60) | (10.00) | (4.05) |
| 8. | నిలిపివేయబడిన కార్యనిర్వర్తనముల లాభం /(నష్టం) | - | - | - | - | - | - |
| 9. | నిలిపివేయబడిన కార్యనిర్వర్తనముల పన్ను వ్యయం | - | - | - | - | - | - |
| 10. | పన్ను తరువాత నిలిపివేయబడిన కార్యనిర్వర్తనముల నుంచి లాభం / నష్టం (8-9) | - | - | - | - | - | - |
| 11. | ఈ కాలానికి లాభం / (నష్టం) (7+10) | 6.63 | (12.23) | (7.49) | (5.60) | (10.00) | (4.05) |
| 12. | ఇతర సమగ్ర ఆదాయం | | | | | | |
| | ఎ) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడలేని ఐటంలు | - | - | - | - | - | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడలేని ఐటంలకు సంబంధించిన ఆదాయ పన్ను | - | - | - | - | - | - |
| | బి) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడే ఐటంలు | - | - | - | - | - | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడే ఐటంలకు సంబంధించిన ఆదాయ పన్ను | - | - | - | - | - | - |
| 13 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (11+12) (ఈ కాలానికి లాభం (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం కలిగి ఉంది) | 6.63 | (12.23) | (7.49) | (5.60) | (10.00) | (4.05) |
| 14 | చెల్లించిన ఈక్విటీ మూలధనం (ఒక్కొక్కటి రూ. 10/- ముఖ విలువ) 05.01.2023 వరకు | | | 1,025.08 | | 1,025.08 | |
| | చెల్లించిన ఈక్విటీ మూలధనం (ఒక్కొక్కటి రూ. 2/- ముఖ విలువ) 06.01.2023 నుంచి | 205.02 | 205.02 | | 205.02 | | 205.02 |
| 15 | గత గణక సంవత్సరం బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివాల్యుయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | | | | | | - |
| 16 | కొనసాగుతున్న కార్యనిర్వర్తనల కోసం ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు | | | | | | |
| | ఎ. బేసిక్ | 0.06 | (0.12) | (0.07) | (0.05) | (0.10) | (0.04) |
| | బి. డైల్యూటెడ్ | 0.06 | (0.12) | (0.07) | (0.05) | (0.10) | (0.04) |
| 17 | నిలిపివేయబడుతున్న కార్యనిర్వర్తనల కోసం ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు | | | | | | |
| | ఎ. బేసిక్ | - | - | - | - | - | - |
| | బి. డైల్యూటెడ్ | - | - | - | - | - | - |
| 18. | ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు (నిలిపివేయబడుతున్న మరియు కొనసాగుతున్న కార్యనిర్వర్తనల కోసం) | | | | | | |
| | ఎ. బేసిక్ | 0.06 | (0.12) | (0.07) | (0.05) | (0.10) | (0.04) |
| | బి. డైల్యూటెడ్ | 0.06 | (0.12) | (0.07) | (0.05) | (0.10) | (0.04) |

**ఆస్తులు మరియు అప్పుల పట్టిక**

రూ. లక్షలలో

| | వివరములు | నాటికి 30.09.2023 రూ. | నాటికి 31.03.2023 రూ. |
|---|---|---|---|
| | ఆస్తులు | | |
| 1. | ప్రస్తుతం కాని ఆస్తులు | | |
| | (ఎ) స్థిర ఆస్తులు, ప్రత్యక్ష ఆస్తులు | 3.15 | 3.41 |
| | (బి) వాయిదా వేసిన పన్ను ఆస్తులు | 0.31 | 0.31 |
| | (సి) ఇతర ఆర్థిక ఆస్తులు | 238.97 | 238.97 |
| | మొత్తం ప్రస్తుతం కాని ఆస్తులు | 239.28 | 239.28 |
| 2. | ప్రస్తుత ఆస్తులు | | |
| | (ఎ) వాణిజ్యంలో స్టాక్ | 0 | 0 |
| | (బి) ట్రేడ్ రిసీవబుల్స్ | 45.08 | 45.36 |
| | (సి) నగదు మరియు నగదుకు సమానమైనవి | 0.87 | 0.95 |
| | (డి) ఇతర ప్రస్తుత ఆస్తులు | 41.75 | 39.66 |
| | మొత్తం ప్రస్తుత ఆస్తులు | 87.70 | 85.97 |
| | మొత్తం ఆస్తులు | 330.13 | 328.66 |
| | ఈక్విటీ మరియు లయబిలిటీలు | | |
| 1 | వాటాదారుల నిధులు | | |
| | (ఎ) వాటా మూలధనం | 205.02 | 205.02 |
| | (బి) రిజర్వులు మరియు మిగుళ్లు | (135.96) | (130.36) |
| | మొత్తం వాటాదారుల నిధులు | 89.06 | 74.66 |
| 2 | ప్రస్తుతం కాని అప్పులు | | |
| | (ఎ) రుణాలు | 145.17 | 112.19 |
| | మొత్తం ప్రస్తుతం కాని మొత్తం అప్పులు | 145.17 | 112.19 |
| 3 | ప్రస్తుత అప్పులు | | |
| | (ఎ) రుణాలు | 114.09 | 133.35 |
| | (బి) చెల్లింపుదగిన ట్రేడ్ | | |
| | (i) మైక్రో ఎంటర్‌ప్రైజెస్ & స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ యొక్క రావలసిన మొత్తం బకాయిలు | 0 | 0 |
| | (ii) మైక్రో ఎంటర్‌ప్రైజెస్ & స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ కాక క్రెడిటార్ల రావలసిన | 0.23 | 6.49 |
| | ఇతర ప్రస్తుత అప్పులు | 0 | 0 |
| | స్వల్పకాల ఏర్పాట్లు | 1.58 | 1.97 |
| | ఉప మొత్తం - ప్రస్తుత అప్పులు | 115.90 | 141.81 |
| | మొత్తం ఈక్విటీ మరియు అప్పులు | 330.13 | 328.66 |

గమనిక:

1. ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు 31.10.2023న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో వారిచే పరిగణనలోనికి తీసుకొనబడినవి.
2. గత సంవత్సరపు అంకెలు అవసరమైన చోట రీగ్రూప్ చేయబడినవి.

హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/- జె.వి.ఆర్. మోహన్ రాజు,
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00060800)

ప్రదేశం: హైదరాబాద్
తేది : 31-10-2023

**30 సెప్టెంబర్, 2023తో ముగిసిన సంవత్సరానికి వచ్చే నగదు పట్టిక**

రూ. లక్షలలో

| | వివరములు | 30-09-2023 | 31-03-2023 రూ. |
|---|---|---|---|
| ఎ. | కార్యనిర్వహణల నుంచి కార్యకలాపాల నుంచి వచ్చే నగదు | | |
| | పన్నుకు ముందు నికర లాభం (నష్టం) | (5.60) | (3.79) |
| | సర్దుబాట్లు కోసం: | | |
| | రుణగ్రహీతలకు ఏర్పాట్లు | - | - |
| | తరుగుదల | 0.26 | 0.57 |
| | నిర్వహణల మూలధనం మార్పులకు ముందు నిర్వహణ లాభం | (5.34) | (3.22) |
| | నిర్వహణల మూలధనంలో చలనం | | |
| | చెల్లించుదగు ట్రేడ్‌లో పెరుగుదల (తగ్గుదల) | (6.26) | 6.36 |
| | ప్రొవిజన్స్‌లో తగ్గుదల (పెరుగుదల) | (0.39) | (0.13) |
| | అప్పులలో పెరుగుదల (తగ్గుదల) | (19.26) | 23.87 |
| | ట్రేడ్ రిసివబుల్స్‌లో పెరుగుదల (తగ్గుదల) | 0.28 | (31.86) |
| | ఇన్వెంటరీలలో పెరుగుదల (తగ్గుదల) | - | - |
| | ఇతర ఆర్థిక ఆస్తులలో తగ్గుదల (పెరుగుదల) | (2.09) | - |
| | ఇతర ప్రస్తుత ఆస్తులలో తగ్గుదల(పెరుగుదల) | - | 0.00 |
| | కార్యనిర్వహణల నుంచి ఏర్పడిన నగదు | (33.05) | (4.98) |
| | తగ్గింపు: చెల్లించిన ఆదాయపు పన్ను | - | - |
| | కార్యనిర్వహణల కార్యకలాపాల నుంచి వచ్చే నికర నగదు | (33.05) | (4.98) |
| బి | పెట్టుబడుల కార్యకలాపాల నుంచి వచ్చే నగదు | | |
| | స్థిరాస్తుల కొనుగోలు | - | - |
| | పెట్టుబడి కార్యకలాపాలలో వినియోగించిన నికర నగదు | - | - |
| సి. | ఫైనాన్సింగ్ కార్యకలాపాల నుంచి వచ్చే నగదు | | |
| | తిరిగి చెల్లించిన దీర్ఘకాలిక రుణాల నుంచి మొత్తాలు | 32.98 | 5.02 |
| | చెల్లించిన వడ్డీ | - | - |
| | ఫైనాన్సింగ్ కార్యకలాపాలలో వినియోగించిన నికర నగదు | 32.98 | 5.02 |
| | నగదు మరియు నగదు సమానతలలో నికర పెరుగుదల | (0.08) | 0.04 |
| | ఈ సంవత్సరం ప్రారంభంలో నగదు మరియు నగదు సమానతలు | 0.96 | 0.91 |
| | ఈ సంవత్సరం అంతంలో నగదు మరియు నగదు సమానతలు | 0.88 | 0.96 |

వచ్చే నగదు వివరణ పట్టికపై అక్కౌంటింగ్ ప్రమాణాలు 3 పేర్కొన్న విధంగా పరోక్ష పద్ధతి ఉపయోగిస్తూ పైన తెల్పిన వచ్చే నగదు వివరణ పట్టిక తయారు చేయబడినది.

హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/- జె.వి.ఆర్. మోహన్ రాజు,
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00060800)

ప్రదేశం: హైదరాబాద్
తేది : 31-10-2023